www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 23 జూలై 2023

5

అన్నమయ్య

రైల్వే రాయితీ పునరుద్ధరణకు చొరవ చూపండి

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

తల్లిదండ్రుల నిర్వహణ మరియు సంక్షేమం,సీనియర్ సిటిజన్స్ చట్టం సవరణ బిల్లు-2019 కోసం కలెక్టర్ గిరీష, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణకిషోర్‌కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మునిగోపాలకృష్ణ వినతి పత్రం అందజేశారు. శనివారం మదనపల్లెలో జరిగిన దివ్యాంగులు, వయో వృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా వారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ద్వారా లోకసభ ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి తమ విజ్ఞప్తిని తెలియజేయాలని కోరారు. నాలుగేళ్లుగా ఈ బిల్లు పార్లమెంటులో పెండింగులో ఉందని, ఈ సవరణ బిల్లు 2019 కోసం ప్రయత్నించాలన్నారు. సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీని పునరుద్ధరించడం, సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ఎల్డర్స్ అబ్యూజ్ కి నో చెప్పాలని, భారతదేశంలో 17 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారని గుర్తు చేశారు.

రక్తసిక్తం

ప్రమాదంలో నుజ్జునుజ్జైన ట్యాంకర్, ఆర్‌టిసి బస్సు

ప్రమాదంలో మృతిచెందిన శ్రీనివాసులు, శేఖర్, అమర్‌నాథ్‌రెడ్డి, బాష

ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

25 మందికి గాయాలు

జాతీయ రహదారిపై స్తంభించిన రాకపోకలు

ప్రజాశక్తి-పుల్లంపేట

జిల్లాలోని ఓబులవారిపల్లె మండలంలో శనివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. చిన్నఓరంపాడు మలుపు వద్ద జాతీయ రహదారిపై కడప నుంచి తిరుపతికి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన ఆయిల్ ట్యాంకర్ వేగంగా ఢీకొట్టింది. ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. చికిత్స కోసం రాజంపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరొకరు మృతి చెందారు. మరో 25 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉంటే తిరుపతికి తరలించారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ అతివేగమే ప్రమదానికి కారణమని పోలీసులు, స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాద ఘటనతో రాజంపేట-తిరుపతి జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రమాదంలో ఓబులవారిపల్లె మండలంలోని జ్ఞానంపల్లికి చెందిన గుండాల శ్రీనివాసులు(55), రాజంపేట మండలం వెంకట రాజంపేటకు చెందిన కోమవతి శేఖర్ (45), చిట్వేలికి చెందిన దుగ్గిలపాడు అమర్‌నాథ్‌రెడ్డి(48), కడపకు చెందిన కమలోకర్ బాషా (65) మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. సంఘటనపై ఓబులవారిపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో బోల్తాపడిన ట్యాంకర్, సంఘటన స్థలంలో ప్రయాణికులు, స్థానికులు

మృతులకు రూ.10 లక్షల పరిహారం

ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఒక్కొక్కరికి రూ.10 లక్షలు, తీవ్ర గాయాలైన వారికి రూ.2 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.50 వేల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గిరీష ప్రకటించారు. కడప-తిరుపతి రహదారి మార్గమధ్యంలో గల చిన్న ఓరంపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో నలుగురు చనిపోయారని తెలిపారు. వారి కుటుంబాలకు సంతాపం తెలుపుతూ వీరికి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరితగతిన అందజేస్తామని పేర్కొన్నారు. గాయాలైన వారికి ఆర్టీసీ వారి తరపున ఉచితంగా వైద్యం అందించబడుతుందని తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి రాయచోటి

జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ గిరీష ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మొదట గత సమావేశంలో వివిధ అంశాల్లో పేర్కొన్న సమస్యలపై శాఖాపరంగా తీసుకొన్న చర్యలు, గృహ నిర్మాణం, నాడు-నేడు, ఐసిడిఎస్, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్యం, ఆరోగ్యశ్రీ, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జగనన్న స్వచ్ఛసంకల్పం, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, విద్యుత్తు, జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షా పథకం, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందిం చడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందిన్నారు. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందు కుని జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దాంన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత. ప్రభుత్వంలో భాగస్వాములైన కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైఅర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయలిన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో ప్రతి గడపకు పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. సంపూర్ణంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. నూతన జిల్లా అయినందున మరింత అభివృద్ధి చెందేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పథకాల అమలు విష యంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వద్దకు ప్రజలు వచ్చినప్పుడు ఎంత ఒత్తిడి ఉన్న ఓపికగా సమాధానం చెప్పడం నేర్చుకోవాలన్నారు. సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, కడప, చిత్తూర్ జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, జి.శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి.ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి, జెసి పర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, ఆర్డీవోలో రంగస్వామి, మురళి, భాస్కర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి

'మణిపూర్' ఘటనపై నిరసనలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా జిల్లాలో నిరసనలు హోరెత్తాయి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి అంగన్వాడీలతో కలిసి శనివారం నల్లపట్టీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణకై ఎన్ని చట్టాలున్నా ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే పోలీసుల సహకారంతో మరిన్ని దాడులు జరుగుతున్నవని ఇలాగైతే స్త్రీలను మ్యూజియంలో చూడాల్సి ఉంటుందని వాపోయారు. మణిపూర్ మహిళల మీద దాడి దేశ గౌరవం మీద జరిగినట్లుగా భావించి నిందుతులకు కఠిన శిక్ష విధించి భాధితురాలికి న్యాయం జరిగేంతవరకు అన్ని వర్గాల ప్రజలతో కలసి పోరాడతామన్నారు. రాష్ట్రంలో ఉండే 80 శాతం అటవీ ప్రాంతం నుండి కుక్కి తెగకు చెందిన గిరిజనులను తరిమివేసి అటవీ ప్రాంతంలో ఉన్న రకరకాల ఖనిజ సంపదను ఆదాని ,అంబానీలకు కట్ట పెట్టడానికే కేంద్ర ప్రభుత్వం కుకీలు మైథిండ్ల మధ్య ఉన్న స్థానిక సమస్యలను ఉపయోగించుకుని మణిపూర్ మంటల్లో మాడి పోవడానికి కారణమైందన్నారు. మణిపూర్‌లో ఉన్న కుకీ తెగకు చెందిన గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకే మైదాన ప్రాంత వాసులు అటవీ ప్రాంతంలోని భూములు కొనే అవకాశం లేదని కుకి లకు ఉన్న రిజర్వేషన్ లాగా తమకు కూడా కల్పించాలని మైతిండ్లు చేసే డిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వం గిరిజనుల పైకి మైథిలిలను ప్రోత్సహించడం దారుణమని వారన్నారు. ఈ రెండు తెగల మధ్య ఉన్న ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసే అవకాశం ఉన్నప్పటికీ గిరిజనుల పైకి మైథిల్లను ప్రోత్సహించి మైదాన ప్రాంతం వాసులు గిరిజనుల భూములు కొనే విధంగా చట్టం చేయాలనే డిమాండ్ కు ప్రభుత్వం పరోక్షంగా మద్దతు తెలపడం వలన మణిపూర్‌లో సమస్య ఇంత జటిలం అయిందన్నారు. ప్రభుత్వం అండ చూసుకొని మానవత్వం మంట కలిసేలా కుక్కి తెగకు చెందిన గిరిజన మహిళలపై అత్యాచారాలకు పాల్పడి మానవత్వం మంట కలిసేలా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, యానియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు వి.సిద్ధమ్మ, ఖాజాబి, విజయమ్మ, అరుణ, సురేఖ, సుహాసిని, ఇందిరమ్మ, అమరావతి, అనసూయమ్మ, దీప్తి, హాజీరా, రాధ, ఇర్షాద్, రమీజా పాల్గొన్నారు.

రాయచోటి : నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు

రాయచోటి :మణిపూర్ లో గిరిజన మహిళలపై జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ సహాయ కార్యదర్శి మిఠాయిగిరి ఖాదర్బాషా నేతృత్వంలో తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ ప్లెక్సీ వద్ద శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఉండే 80 శాతం అటవీ ప్రాంతం నుండి కుక్కి తెగకు చెందిన గిరిజనులను తరిమివేసి అటవీ ప్రాంతంలో ఉన్న రకరకాల ఖనిజ సంపదను ఆదాని ,అంబానీలకు కట్ట పెట్టడానికే కేంద్ర ప్రభుత్వం కుకీలు మైథిండ్ల మధ్య ఉన్న స్థానిక సమస్యలను ఉపయోగించుకుని మణిపూర్ మంటల్లో మాడిపోవడానికి కారణమైందన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ధనుంజయ్ కుమార్, రాజకుమార్ రాజు, ఆనంద్ కుమార్, కృష్ణయ్య, హుమయున్ భాష, రవిశంకర్, ఖీజర్ అలి, సయ్యద్, ఇలియాస్ భాషమ, వరలక్ష్మి, రేతేజ, జూనియర్ ఆనంద్, ఉత్తేజ్ పాల్గొన్నారు. **పుల్లంపేట** : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసా య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జయరామయ్య, కెవి పిఎస్ మండల కార్యదర్శి ఎన్.పెంచలయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఎ.చెంగయ్య, సి.హరి ప్రసాద్, సిఐటియు మండలం కార్యదర్శి కె.వి.రమణ, నాయకులు ఎ.సురేంద్ర, సి.రఘు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకు అవసరమైన అన్ని సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా డ్రిప్ పరికరాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన వాహనాలను కలెక్టర్ గిరీష, కడప, చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఆకేపాటి అమర్నాథరెడ్డి, జి.శ్రీనివాసులు, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి.ద్వారక నాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మేడా మల్లిఖార్జునరెడ్డిలతో కలసి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. 150 మంది రైతులకు 160 హెక్టార్లకు రూ.2.50 కోట్ల రాయితీతో బిందు, తుంపర్ల సేద్యమునకు సంబంధించిన పరికరాలను అందజేయడం జరుగుతోందన్నారు. రైతులకు వారి ఇంటి ముంగిటకే సేవలందించేందుకు రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలన్నారు. పంటకు నీరు ఎక్కువైనా దిగుబడి రాదని తగినంత నీరు అందించేందుకు డ్రిప్ పరికరాలు ఉపయోగ పడతాయని చెప్పారు. ఈ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా మామిడి పంట ఉందని తక్కువ నీటితో పంటసాగు చేసేందుకు డ్రిప్ ఉపయోగపడుతున్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించేందుకు అవసరమైన డ్రిప్ పరికరాలను ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తోందన్నారు. ఈ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి సాధించాలని తెలిపారు. జిల్లాలో 12000 హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్య పరికరాల ఏర్పాటు లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎపిఎంఐపి వెంకటేశ్వర రెడ్డి, జెడిఎచంద్రనాయక్, రైతులు పాల్గొన్నారు.

వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : గిరీష

మదనపల్లె అర్బన్: విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. శనివారం మదనపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆలింకో సహకారం, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి నిధులతో విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్లు, వీల్ చైర్స్, బ్యాటరీ సైకిల్, తదితర పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు ఫోల్డింగ్ వీల్ చైర్స్, బ్యాటరీ సైకిల్స్, తదితర పరికరాలు అందజేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయం అన్నారు. స్పందన కార్యక్రమంలో చాలా మంది విభిన్న ప్రతిభావంతులు వీల్ చైర్స్, బ్యాటరీ సైకిల్స్, కావాలని అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1057 మంది లబ్ధిదారులకు 1.20 కోట్ల రూపాయల విలువచేసే1682 పరికరాలను విభిన్న ప్రతిభావంతులకు అందజేయడం జరుగుతోందన్నారు. విభిన్న ప్రతిభావంతులు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. వీరు ఎవరికీ తక్కువ కాదని వీరు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకువెళ్లాలన్నారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, వివిధ పథకాలు ప్రవేశపెట్టి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంపీ నిధుల నుంచి పెద్ద ఎత్తున వీల్ చైర్స్, ట్రై సైకిల్ పంపిణీ చేయడం ఇదే మొదటిసారి అన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోజరెడ్డి, ఎపి వికలాంగుల సంక్షేమ శాఖ చైర్పపర్సన్ ముంతాజ్ పఠాన్, అర్‌డిఒ మురళి, ఎడి కృష్ణ కిషోర్, తహశీల్దార్ షేక్ మహబూబ్ చాంద్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ

రాయచోటి: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అసైన్మెంట్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 2437 మంది లబ్ధిదారులకు 3279.94 ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి భూ పంపిణీ చేసేందుకు రెండో విడత భూ పంపిణీకి సంబంధించి ఆగస్టు 15వ తేదీ లోపల భూములు గుర్తించాలన్నారు. భూ పంపిణీ చేసిన తర్వాత లబ్ధిదారుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి భూ పంపిణీకి సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ఎన్నో రోజుల తర్వాత జిల్లాలో భూ పంపిణీ కార్యక్రమం చేపడం జరుగుతుందని భూ పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత తహశీల్దారులకు సూచించారు. రెండో విడత భూ పంపిణీకి సంబంధించి ఆగస్టు 15 తేదీ లోపల భూములు గుర్తించాలని తహశీల్దార్‌లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి.ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రా రెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, ఆర్డీవోలు తహసీల్దారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థుల సమస్యలపై ఈ 24న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల సమస్యలపై వివిధ రూపాల్లో ప్రభుత్వానికి విన్నవించినా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వైఖరిని మార్చుకుని ఇంటర్ విద్యార్థుల సమస్యలు సత్వరమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలు ప్రారంభమై 52 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించడంలో విఫలం చెందిందని విమర్శించారు. పుస్తకాలు లేకుండా చదువు ఎలా సాగుతుందని ప్రశ్నించారు. 3000 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ నాలుగేళ్లలో వాటి భర్తీ ఊసెత్తలేదన్నారు. పుస్తకాలు, అధ్యాపకులు కొరత వలన గత విద్యా సంవత్సరంలో 36 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారన్న విషయం ప్రభుత్వం గమనంలో ఉండాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన మధ్యాహ్న భోజన పథకాన్ని వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత నిలిపివేసిందన్నారు. సమస్యల పరిష్కారానికై నెల రోజులుగా అనేక రూపాల్లో విన్నవిస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ప్రభుత్వం వెంటనే మొద్దు నిద్ర వీడి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్షని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, పట్టణ నాయకులు శంకర్, బాలాజీ, చరణ్, శేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బార్ అసోషియేషన్ హాల్ నందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ఆర్‌డిఒ రంగస్వామిలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ ఆవరణంలో గాని, లేదాచిత్తూరు రహదారి రింగ్ రోడ్డు సమీపంలో స్థల సేకరణ, భవన నిర్మాణాలకు నిధులు, న్యాయవాదులకు ప్రభుత్వ ధరల ప్రకారం ఇంటి స్థలాల ఏర్పాటు తదితర అంశాల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రేమ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎపిపి జగన్ మోహన్ రెడ్డి, వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి : పిసిసి

వేంపల్లె : మాజీ మంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య కేసులో నిష్పాక్షికంగా, సమగ్రంగా దర్యాప్తు జరగాలంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేయాలని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో వైసిపి ప్రభుత్వం నిందితులకు కొమ్ము కాస్తున్నట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వం సకాలంలో చార్జిషీట్ వేయని కారణంగా ఎ1 నిందితుడైన ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ 9 నెలల 11 రోజులు దర్యాప్తు చేసినప్పటికీ కేసు ఒక కొలిక్కి రాలేదని చెప్పారు. జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సిబిఐ విచారణ చేయాలని చేసినట్లు తులసిరెడ్డి గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక సిబిఐ విచారణ వద్దని హైకోర్టుకే చెప్పారని తెలిపారు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని ఎ5 నిందితునిగా సిబిఐలో చార్జిషీట్‌లో చేర్చినప్పటికీ అతనిపై పార్టీ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. కడప వదలి వెళ్లాక పోతే బాంబులు వేసి చంపేస్తామని ఓ సామాన్యుడు సిబిఐను బెదరిస్తున్నాడు అంటే ఆశక్తి ఎక్కడ నుంచి వచ్చిందో అందరికీ తెలుసు అన్నారు. రాజకీయ పెద్దల భరోసాతోనే సిబిఐని బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పెద్దలుఅండ లేకపోతే ఎ6 నిందితుడు ఉదయ్ కుమార్ రెడ్డి సిబిఐ అధికారి రామ్ సింగ్ పై కేసు పెట్టగలడా అని విమర్శించారు. ఎ8 గా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా, విచారించకుండా పార్టీ, ప్రభుత్వ యంత్రాంగాన్ని నియంత్రించింది వాస్తవం కాదా అన్నారు. బాహ్య ప్రపంచానికి తెలియక ముందే హత్య విషయం సిఎం జగన్‌కు తెలిసినట్లు తెలుస్తున్నట్లు చెప్పారు. వివేక హత్యకు రాజకీయ కారణమని షర్మిలా వాంగ్మూలం ఇవ్వడం గర్హనీయమని అన్నారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కూడాసిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి ఫయాజ్ ఉన్నిసా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

చదువుకునే వయసులో బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని లక్కిరెడ్డిపల్లి సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ఫయాజ్ ఉన్నిసా పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లి జడ్పి బాలికల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు పాఠశాలకు వెళ్లి బాగా చదువుకొని మంచి విజ్ఞానవంతులు కావాలని, చాలామంది పేదవారు ఆడపిల్లకు చదువు ఎందుకని చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేస్తున్నారని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని అన్నారు. పాఠశాలకు వెళ్లేటప్పుడు ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలు చదువుకోడానికి ప్రభుత్వ వసతి గృహాలు ఎన్నో ఉన్నాయని వాటిలో చదువుకొని మంచి విద్యావంతులు కావాలని తెలిపారు. సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు సైబర్ నేరగాళ్లు ఫోన్లో ద్వారా ఏడిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. పేద పిల్లలు చదువుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో వసతులు ఏర్పాటు చేసిందని ప్రతి తండ్రి తన బిడ్డలను బాగా చదివించుకొని మంచి భవిష్యత్తును అందించాలన్నారు. కార్యక్రమంలో సిఐ మల్లికార్జునరెడ్డి, హెచ్ఎంఒ జగన్మోహినిదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-రాజంపేట రూరల్

మండల పరిధిలోని మిట్టమీదపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సుండువారిపల్లి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో రామాలయాన్ని నిర్మించి ఇవ్వాలని శనివారం కాలనీకి సంబంధించిన లబ్ధిదారులు ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డికి వినతి పత్రాన్ని అంది ంచారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా టిటిడి ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో రామాలయం నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీనిచ్చారు. కార్యక్రమలో గ్రామస్తులు రమణయ్య, నారాయణ, రాము లయ్య, రమణ, నరసింహులు, సుబ్రహ్మణ్యంరాజు వెంకటయ్య, గంగయ్య పాల్గొన్నారు.

25న ఉద్యోగ మేళా

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని శ్రీసాయి డిగ్రీకళాశాలలో ఈనెల 25న ఎపిఎస్-ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బిటెక్‌లో ఉత్తీర్ణులైన యువత ఉద్యోగమేళాకు హాజరు కావచ్చని సూచించారు. సుమారు 16 కంపెనీలు ఉద్యోగమేళాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అంటు వ్యాధుల నుంచి పిల్లలను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

అంటు వ్యాధుల నుంచి మనం మన పిల్లలను సంరక్షించుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. శనివారం పట్టణం ఎల్లమంద క్రాస్ లోని అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, పారామెడికల్ సిబ్బందితో కలిసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు శరీరంపై ప్రతికూల ప్రభావం చూపి జలుబు, జ్వరాలు తల, ఒల్లు నొప్పులు, చెడు ప్రభావాలు చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ, ఎఎన్ఎం భార్గవి, సిహెచ్ఒ రాజేశ్వరి, టీచర్స్ వెంకట రత్నం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

25న వాహనాలకు వేలం

ప్రజాశక్తి-రామసముద్రం

మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పోలీసు స్టేషన్ ఆవరణములో ఈనెల 25న ఉదయం 10 గంటలకు క్రైమ్ వాహనాలు, 12 ద్విచక్ర వాహనాలను బహిరంగవేలం వేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిఆరు. వేలంపాట పాడుటకు ఆసక్తి గలవారు నిర్ణయించిన ధరలో సగం రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకుని బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు. వేలం పాటలో వాహనాలు దక్కించుకున్న వారు జిఎస్‌టి అదనంగా చెల్లించాలని తెలిపారు.

నీతి కథలతో విద్యార్థుల్లో ధార్మిక ప్రవర్తన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నీతి కథల ద్వారా విద్యార్థులలో ధార్మిక ప్రవర్తన నెలకుంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 'కథ చెబుతారా ఊ కొడతాం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల నుంచి సీనియర్, జూనియర్ విభాగాలలో విద్యార్థులు పోటీపడ్డారు. రామాయణం, మహాభారతం, భాగవతం, పంచతంత్ర నీతి కథలు వంటి అంశాల నుంచి చక్కగా నీతి కథలను చెప్పారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు ఇతిహాసాలలోని నీతి కథలను నేర్చుకుని, ఆవలంభించడం ద్వారా వారిలో ధార్మిక చింతన అలవడడమేకాక అత్యున్నతమైన సామాజిక స్పృహ నెలకొంటుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట :** రీజెన్సీ నలంద విదార్థులు కథ చెబుతారా ఊ కొడతాం కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల లో టిటిడి ధర్మ ప్రచారం పరిషత్ ఆధ్వర్యంలో నిర్వమించిన కథల పోటీలలో ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.మురళి మోహన్, తెలుగు ఉపాధ్యాయులు నాగార్జున పాల్గొన్నారు.

జెవికె పేద విద్యార్థులకు వరం

ప్రజాశక్తి-రామసముద్రం

జిల్లా జగనన్న విద్యా కానుక అబ్జర్వర్ అబ్దుల్ గని శనివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దకురపల్లి పంచాయతీ మట్లవారిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక విద్య పథకాలలో జగనన్న విద్యా కానుక పేద విద్యార్థులకు వరమని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ హేమలత, ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, ఆశాజ్యోతి, కుసుమ, అన్వేష్, సిఆర్‌పిలు దామోదరం, హరి, రామానుజులు సుధాకర్ రెడ్డి, అనిత, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PILER
O.S.No. 177/2011
Pothamsetty Ramamurthy.
...Plaintiff
Vs
P.Bhagyamma & Others.
...Defendants
SUIT SUMMONS TO 4th DEFENDANT
D4) Basireddygari Venkataramana Reddy, S/o Basi Reddy, Resident of Rayachoti Raod, T.Sundupalli Village & Mandal, Annamaiah District.
Please take notice that the above suit is posted to Dt.28.07.2023 for your appearance in person or through your advocate failing which the above suit will be decided exparte.
//By Order of the Court//
R.CHANDRA SEKHAR
Advocate for Plaintiff
PILER.

ఇంటి నిర్మాణాల్లో మొదటి స్థానం :'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

హాజరైన కౌన్సిలర్లు

ఉమ్మడిజిల్లాలో జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాల్లో నియోజవర్గం మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమా వేశానికి ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని రకాలుగా సమస్య లను పరిష్కరించాలన్నా తపనతో ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడిడ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. కౌన్సిలర్ వరకు అందరినీ వివిధ సంక్షేమాల పథకాల పేరుతో గడప గడపకూ పరుగులు తీయించి ప్రజల సమస్యలను తెలుసుకుని అప్పటి కప్పుడే వాటిని పరిష్క రించే విధంగా సిఎం అహర్నిశలు కృషి చేస్తు న్నారని అన్నారు. కులం, మతం పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అంది స్తున్నామని చెప్పారు. కూచివారిపల్లెకు చెందిన గుత్తా వెంకట్రా మనాయుడు పేరుతో వత్తలూరుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 544 లో త్రిభు జాకారంలో ఉన్నటువంటి 22 సెంట్ల స్థలంలో అర్బన్ డెవలప్మెంట్ కింద మున్సిపాలిటీ వారు ఒక పార్కును నిర్మించి ఆపార్కుకు గుత్తా వెంకట్రామనాయుడు పేరును నామకరణం చేస్తున్నామని చెప్పారు. ఇది చాలా ఆనదించదగ్గ విషయమన్నారు. వెంకట రామనాయుడు గతంలో సర్పంచ్ గా పనిచేసి ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలకు, కళాశాలకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చారని ఆయన సేవలను ఎన్నటికీ మరువలేమని చెప్పారు. ఆయనను గుర్తుపెట్టుకుని టిడిపి చేయలేని పనిని ఆయన పేరు మీద పార్కును ఏర్పాటు అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ పరిధిలోనే సచివాలయం ఉండాలి

సుదూర ప్రాంతంలో ఏర్పాటుపై ప్రజల ఆగ్రహం

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లె-2 గ్రామ పంచాయతీ సచివాలయం

జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో ఒకటిగా గుర్తింపు పొందిన నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన నాగిరెడ్డిపల్లె-2 సచివాలయాన్ని నందలూరు గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయడం బాధాకరమని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగిరెడ్డిపల్లె పంచా యతీ పరిధిలో మూడు సచివాలయాలు ఉండగా అరవపల్లెలోని పాత పంచాయతీ కార్యాలయంలో సచివాలయం-1, నాగిరెడ్డిపల్లె సచివాలయం-2ను 3 కి.మీ. దూరంగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాల సమీ పంలో నందలూరు పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అనే ధ్యేయంతో సచి వాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సచివాల యాలను గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలనే సంక ల్పానికి విరుద్ధంగా సచివాల యాన్ని ఏర్పాటు చేశా౦న్నారు. తొమ్మిదివేల పైచిలుకు ఓటర్లున్న గ్రామ పంచా యతీపై స్థానిక ప్రజా ప్రతి నిధులు వైఫల్యంతో సంబం ధిత సచివాలయాన్ని వేరే గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. దూరంగా ఏర్పాటు చేసిన సచివాలయాలకు పోవా లంటే సామాన్య ప్రజలకు ఇబ్బంది మారుతోందని ఆటో ఛార్జీలకు రూ.100 వరకు ఖర్చవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పందించి నాగిరెడ్డిపల్లె పంచాయతీకి సంబంధించిన సచివాల యాలను పంచాయతీ పరిధిలోనే ఏర్పాటు చేయాలని కోరారు.

విశ్వం ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలించిన 'న్యాక్ టీమ్'

ప్రజాశక్తి-కురబలకోట

అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో న్యాక్ టీమ్ శనివారం పర్యటించిందని ప్రిన్సిపల్ డి.రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న కోర్సులు, విద్యార్థులకు కలిపిస్తున్న సదుపాయాలు, స్పోర్ట్స్, హాస్టల్ సదుపాయాలా గురించి న్యాక్ బృందం అడిగి తెలుసుకుంటారని అన్నారు. కళాశాలలో బీటెక్, ఎంటెక్, ఎంబిఎ చదువుతున్న విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలలో అధ్యాపకులు విద్య ఎలా బోధిస్తున్నారు, విద్యార్థులకు అర్థం అవుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారని అన్నారు. స్పోర్ట్స్ బోర్డును సందర్శించి ఇండోర్ స్టేడియం, బాస్కెట్ బాల్ కోర్ట్, జిమ్ సెంటర్‌ను పరిశీలించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి కళాశాల గురించి అడిగి తెలుసుకున్నారన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించి కళాశాలలో వారికి కలిపిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యాప్రమాణాలు బాగున్నాయని న్యాక్ బృందం ప్రశంసించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్య, సదుపాయాలు బాగా అందిస్తున్నారని చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డిని అభినందించారు. న్యాక్ బృందాని కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్య క్రమంలో అధ్యాపకులు, రఘునాథ్‌రెడ్డి, అంజప్ప పాల్గొన్నారు.

చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-కలకడ

పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరమని ఐటిబిపి ఇన్స్పెక్టర్ విజయేందర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాల ఆవరణంలో ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం జరిగింది. చెట్లు మానవ మనుగడకు ప్రాణవాయువునిస్తాయని, ఏ సమాజంలో అయితే పచ్చని చెట్లు ఉంటాయో ఆ సమాజంలో ఆరోగ్యంతో ప్రజలు జీవిస్తారని , వర్షాలు పడటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ చైర్మన్ మస్తాన్ అహ్మద్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ వృక్షాలను మనం కాపాడుకుంటే అవి మనలను కాపాడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ షర్ఫుద్దీన్, ఐటి బిపి డాక్టర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని ఎంపిపి శ్రీదేవి రవి కుమార్ పేర్కొన్నారు. శనివారం ఎంపిపి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గంగాపురం పంచాయతీ, దొడ్డిపల్లి పంచాయతీ, కత్తివారిపల్లి గ్రామం, ముడియంవారి పల్లి, నవాబ్ పేట పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పేదలకు ఒక వరమని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా ఉచి తంగా ఇస్తున్న సర్టిఫికెట్లు కచ్చితంగా ఉపయోగపడతాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి రవి చంద్రబాబు, ఎంపిడిఒ జి.పరమేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ ప్రదీప్, ఇఒపిఆర్‌డి లతీఫ్‌ఖాన్, ఎపిఎం రమేష్, ఇరిగేషన్ ఎస్ఇ స్వర్ణ, సెక్రటరీలు రామ్మూర్తి నాయుడు, జానకిరామ్, శివాజీ, నాగభూషణ, సర్పంచ్ రామచంద్ర ,శాంతమ్మ, సచి వాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

'నవోదయ'కు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-గాలివీడు

ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జవహర్ నవోదయ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5వ తేదీ వరకు సమయం ఉందని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గేశ్వరరాజు పేర్కొన్నారు. పాఠశాలలో స్టడీ సర్టిఫికెట్ తీసుకొని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-నిమనపల్లి

వరి పంట సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఎఇఒ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శనివారం నిమ్మనపల్లి రైతు భరోసా కేంద్రం-2 పరిధిలోని తిమ్మాపురంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు వరిలో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకంపై వ్యవసాయ సహా యకులు శ్రీకాంత్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వరి పంటను సాగు చేసే రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని, వరి నాట్లలో కాలిబాటలను వదలాలన్నారు. లైన్ షోయింగ్ పద్ధతులను పాటించడం వలన గాలి, వెలుతురు సరిపడా మోతాదులో పంటకు అందుతుందని, తద్వారా పంట ఎదుగుదల బాగుంటుందని అన్నారు. వరి నాటు సమయంలో, కలుపుతీత సమయంలో వ్యవసాయ అధికారులు సూచించిన ఎరువలను తగిన మోతా దులో వాడాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించవచ్చని సూచించారు. కార్యక్రమం పంట ప్రతి దశలోనూ నిర్వహించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ లక్ష్మీ ప్రసన్న, శ్రీకాంత్, రాజశేఖర్, రెడ్డికుమారి, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

గడప గడపకూ కార్యక్రమంలో 'కొరముట్ల'

ప్రజాశక్తి-చిట్వేలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్, కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌వి మోహన్ రెడ్డిలతో కలసి చిట్వేలి గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజారంజక పాలన అందిస్తున్న సిఎం జగన్‌ను మరోమారు ఆదరించాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ బి.రమణరెడ్డి, ఎంపిపి చంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, తహశీల్దార్ శిరీష, ఎంపిడిఒ శివరామిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అన్సర్, సుబ్బరాయుడు, గుండయ్య, హాజరత్‌రెడ్డి, నరసింహులు, నవీన్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్ముల చరిత్ర తెలుసుకోవాలి : సిఐ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చిన్నతనం నుంచే విద్యార్థులకు మహాత్ముల జీవిత చరిత్ర గురించి తెలుసుకోవడం ద్వారా వారు సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోగలరని మదనపల్లె వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా తెలిపారు. పట్టణంలోని నవ చైతన్య భారతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు సంపత్‌కుమార్, ప్రిన్సిపల్ మానస పద్మనాభుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తి నాటి స్వాతంత్ర్య సంగ్రా మంలో ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. చిన్నారులు ప్రదర్శించిన చంద్రశేఖర్ ఆజాద్ కోర్టు ఘట్టం డ్రామా సభికులను ఆకట్టుకుంది.

ఓటరు జాబితాపై ఇంటింటా సర్వే

ప్రజాశక్తి - బి.కొత్తకోట

ఓటరు జాబితాలో సవరణల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డోర్‌టుడోర్ కార్యక్రమంలో భాగంగా బి.కొత్తకోట నగర పంచాయతీ, ఒకటో సచివాలయం పరిధిలో తహశీల్దార్ రఫీక్‌అహ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ చిరునామా మారినా, సర్‌నేమ్స్ తప్పులున్నా బిఎల్‌ఒలు, సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకొస్తే సవరణ చేస్తారన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా తుది ఓటరు జాబితాను రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ బాలాజీ, విఆర్ఒ అమర్ నారా యణ, ఒకటో సచివాలయం వెల్ఫేర్ మౌలా, మహిళా పోలీస్ సుమతి, విఆర్‌ఎ శివమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 22 మంది ఎంపిక

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శనివారం మ్యాజిక్ బస్సు ఇండియ ఫౌండేషన్ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 22 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ ఎంఎన్ సి కంపెనీలో ఉద్యోగాలకు 60 మంది విద్యార్థులు పాల్గొనగా వివిధ దశలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 22 మంది అభ్యర్థులు నియామకం చెందినట్లు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ పి.వెంకటప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనింగ్ ఆఫీసర్ గురుసాయి, సీనియర్ మొబిలైజర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చేయిచేయి కలుపుదాం.. టిబిని అంతం చేద్దాం

ప్రజాశక్తి-పీలేరు

క్షయ వ్యాధిని పూర్తిగా అంతం చేయడానికి ప్రజలందరూ చేయి చేయి కలిపి తమతో సహకరించాలని టిబి అధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ప్రధాన మంత్రి టిబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం పీలేరు టిబి యూనిట్‌లో డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ ఆధ్వర్యంలో పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్ సౌజన్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు నాలుగవ విడత పౌష్టికాహారం వితరణ చేశారు. టిబి రోగులకు సమయానికి మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరు నెలల లోపు పూర్తిగా నయం అవుతుందన్నారు. రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. టిబిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకమవుతుందని అన్నారు. పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు జెవి.అరవింద్, వారి సభ్యులు, వాసవి కపుల్ అధ్యక్షులు మహీధర, ఇతర సభ్యులు, పీలేరు టిబి యూనిట్ పర్యవేక్షకులు మోహన్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-రాయచోటి

స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం కార్యక్రమంలో జగనన్న విద్యా కానుక లో భాగంగా సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను కలెక్టర్ గిరీష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం, ఉప విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ఎడి ప్రసాదబాబు, సుగవాసి రాజారాం, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆర్.శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మలిశెట్టి వెంకటరమణ

పవన్‌ను విమర్శించే అర్హత 'మేడా'కు లేదు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ చిత్త శుద్ధి గురించి విమర్శించే అర్హత ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డికి లేదని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్న మయ్య డ్యామ్ తెగిపోయినప్పుడు, వైద్య కళాశాల మదనపల్లికి తరలిపోయినప్పుడు, జిల్లా కేంద్రం రాయచోటికి తరలిపోయినప్పుడు మీ చిత్తశుద్ధి ఏమైందని మేడాను ప్రశ్నించారు. నియోజకవర్గంలో కనీసం డయాలసిస్ కేంద్రం లేక ప్రజలు వ్యయ, ప్రయాసాలకోర్చి కడప, తిరు పతికి వెళుతున్నా రని, నాలుగేళ్లలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఓటుకు నోటు సమర్పించి అధికారం చేజిక్కించుకుని ఇన్నేళ్లు వృధా గా కాల యాపన చేశారని ఆరోపించారు. రానున్న రోజుల్లో డయాలసిస్ కేంద్రం, వైద్య కళాశాల వంటి అంశాలను పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్య క్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, నాయకులు భాస్కర పంతులు, ఆకుల నరసయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, హేమంత్, ఆచారి, రామ శ్రీనివాస్, వీర మహిళలు జెడ్డా శిరీష, మాధవి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ రాయల దక్షిణకోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ మైఫోర్స్ మహేష్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారమంతా హైదరాబాద్ నానక్ రామగూడాలోని ఎఫ్ఒఎ అనే కంపెనీలో ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఇకపై పవన్‌ను విమర్శిస్తే సహించేదిలేదన్నారు. త్వరలోనే వైసిపికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

ఓటరు ధ్రువీకరణను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఓటరు ధ్రువీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్విన్ తాజ్ దిశానిర్దేశం చేశారు. రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం చంద్ర రైస్ మిల్ ప్రాంగణం దగ్గర, సాయంత్రం బొమ్మనహల్ మండలంలో జరిగిన ఆర్‌టిఎస్ శిక్షణ, ఓటర్ వెరిఫికేషన్ అంశాలపై అవగాహ కార్యక్రమానికి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులు ఎస్.ఎం.ఫర్విన్‌తాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఆర్‌టిఎస్ శిక్షణ నిర్వాహకులు, బూత్ ఇన్‌ఛార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీ లించాలన్నారు. అధికార వైసిపి నాయకులు టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు కుట్రలను పన్నుతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బూత్ ఇన్‌ఛార్జిలు, ఎన్నికల పరిశీలకులు తమకు అప్పగించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో లక్ష్మీప్రసాద్, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పొదుపు సంఘాల సమాఖ్య వార్షికోత్సవం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో శనివారం మండల పరస్పర సహాయక సహకార పొదుపు సంఘాల సమాఖ్య వార్షికోత్సవ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ పొదుపు సంఘాల అక్కచెల్లెళ్లకు వడ్డీ పథకం, అభయ హస్తం ద్వారా మహి ళల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళలకి చెందినప్పుడే కుటుంబం, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని రాబోయే రోజుల్లో మనందరం జగనన్నకు మద్దతుగా నిలచి మరోమారు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సిఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ నరసింహకుమార్, ఎంపిడిఒ రఘురాం, ఎపిఎం సుబ్బలక్షమ్మ, మహిళలు పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-కలికిరి

మండల పరిధిలోని మహల్ గ్రామంలోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని శనివారం కడప రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి షేక్ మాసుంబాషా ఆదేశాల మేరకు విజిలెన్సు, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు సిఐ టి.రెడ్డెప్ప, అసిస్టెంట్ జియాలజిస్ట్ జి.శ్రీనివాసులు, అసిస్టెంట్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ కెవి.కిషోర్‌లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఇతరత్రా సిబ్బంది కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధుల గురించి ఆరా తీశారు. తదుపరి తనిఖీ అధికారులు ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి, వారికి ఇస్తున్న మందుల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. 13 మంది వైద్యులు ఉండవలసి ఉండగా 9 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఆస్పత్రిలో కొన్ని పరికరముల కొరత ఉన్నట్లు గుర్తించారు. వీటన్నిటిపైన సమగ్ర నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది కె.నాగేశ్వరరావు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-రామాపురం

మండలంతో పాటు నియోజక వర్గంలోని మండలాల ప్రజలకు దృష్టి లోపాలు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. 460 మందికిపైగా కంటి వ్యాధులు గల రోగులను పరీక్షించి 70 మందిని అపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరిలో సగం మందిని అదే రోజు తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రికి తీసుకెళ్లి కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించారు. అందరికీ ఆపరేషన్లు విజయవంతం అయ్యా యని వైద్యనిపుణులు తెలిపారు. ఎటువంటి ఖర్చులు లేకుండా ఆపరేషన్లు, మందులు, భోజన, రవాణా వసతులను ఉచితంగా కల్పించారు. మిగిలిన రోగులను కూడా ఈ నెల 25 న మంగళవారం తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లను నిర్వహించనున్నట్లు తెలిపారు.

గిరిజన కాలనీకి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిట్వేలు

మండల పరిధిలోని మైలపల్లి పంచాయతీ ఎం.రాచపల్లి గ్రామంలో ఉన్న గిరిజన కాలనీకి ఇటీవల గిరిజనులు తలపెట్టిన రామాలయ నిర్మాణానికి కువైట్‌లో ఉన్న రాచపల్లి గ్రామ స్తులు చక్రవర్తుల పటంరాజు ఆధ్వర్యంలో శనివారం దేవాలయ నిర్మాణానికి రూ.58 వేలు నగదును గిరిజనులకు అందించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో రాచపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గంజాయి కేసులో మరో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలో ఇటీవల గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసిన కేసుకు సంబంధించి మరో ఇద్దరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని ఎస్ఐ మోహన్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు పట్టణం లోని శృతి, సురేష్ లను అరెస్టు చేసి జైలుకు పంపామని వీరితో పాటు మరికొంత మందిని త్వరలో అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.